పత్రికాప్రకటన                                                                 కాకినాడ, సెప్టెంబర్ 26, 2018.

**పర్యాటకులను ఆకట్టుకోనున్న కాకినాడ బీచ్ ఫ్రంట్.**

**అబ్బుర పరిచే లేజర షోలోని వేపర్ స్క్రీన్ .**

**ఆకట్టుకొనే గ్లాస్ బ్రిడ్జ్, మ్యూజికల్ ఫౌంటేన్.**

**సందర్శకులకు నేటి నుండి అనుమతి.**

కాకినాడ ఎన్‌టిఆర్ బీచ్‌లో భారత ప్రభుత్వ స్వదేశీ దర్శన్ పథకం క్రింద 46 కోట్ల వ్యయంతో చేపట్టిన కాకినాడ బీచ్ ఫ్రంట్ పర్యాటకులను ఆకట్టుకోనుంది. ఈ బీచ్ పార్క్‌ను ఈ నెల 24వ తేదీన తిరుపతి నుండి భారత ఉపరాష్ట్రపతి యం.వెంకయ్యానాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ఈ పర్యాటక ప్రాంతానికి గురువారం నుండి సందర్శకులకు అనుమతించనున్నారు. 50 ఎకరాల స్థలంలో చేపట్టిన పర్యాటక సోయగాలైన మ్యూజికల్ ఫౌంటేన్, గ్లాస్ బ్రిడ్జ్, ల్యాండ్ స్కేపింగ్, యాంఫీ థియేటర్ పర్యాటకులను వినోదపర్చనున్నాయి. జిల్లాలో మొట్టమొదటి సారిగా లేజర్‌షోలో భాగంగా వేపర్ స్క్రీన్‌పై వీడియో ఫిల్ములు ప్రదర్శన తదనుగుణంగా సంగీత శ్రవంతి ప్రజలను అబ్బురపరుస్తాయి . పర్యాటకుల కోసం ప్రత్యేక ఫుడ్ కోర్టులు, గ్యాలరీలు గేమింగ్ జోన్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ పర్యాటక ప్రోజెక్ట్‌ను గురువారంనాడు రాష్ట్ర డిప్యూటీ సియం నిమ్మకాయల చినరాజప్ప, శాసన మండలి ఉప సభాపతి రెడ్డి సుబ్రహ్మణ్యం, పలువురు ప్రజాప్రతినిధుల సమక్షంలో సందర్శకులకు అనుమతించే ఏర్పాట్లను చేశారు. బుధవారంనాడు సాయంత్రం 6 గంటలకు ప్రారంభించే ఈ ప్రోజెక్ట్‌లో లేజర్ షోలకు ప్రత్యేక టైంలను ఏర్పాటు చేశారు. పర్యాటకంలో భాగంగా వివిధ సంస్థలు, శాఖలు సమావేశాలను నిర్వహించుకోవడానికి కాన్ఫరెన్స్ హాలు సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు. కాకినాడ బీచ్ ఫ్రంట్‌లో చేసిన ఏర్పాట్లను జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా బుధవారంనాడు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రప్రభుత్వ రిటైర్డ్ మఖ్యకార్యదర్శి యం.శామ్యూల్ ఈ ప్రోజెక్ట్‌ను బుధవారంనాడు సందర్శించి కాకినాడ తీరప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా చేపట్టనున్న పనులను అభినందించారు.

( సమాచార శాఖ చే జారీ )